# పేద ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం శ్రద్ధ కనబరుస్తుంది..

**శిశుసంరక్షణ కేంద్రంలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ కు భూమిపూజ..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 11 ప్రభాతవార్త:** పేద ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం శ్రద్ద కనబరుస్తూ వైద్య ఖర్చులకు నిధులు విడుదల చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.48,20,500ల చెక్కులను 150మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాతా శిశు సంరక్షణ కేంద్రం పరిధిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ కు భూమిపూజ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## పల్లెల అభివృద్ధికై సర్పంచ్‌ల భిక్షాటన..!

- **అభివృద్ధి నిధులు పక్కదారి మళ్లీంపు..**
- **కాంగ్రెస్ సర్పంచ్‌ల నిరసన**

**అచ్చంపేట, జనవరి 11, ప్రభాతవార్త:**పల్లెల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం ద్వారా అందించే నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లకు తెలియకుండా పక్కదారి పట్టించడాన్ని నిరసిస్తూ బుధవారం అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని భావించి దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ సర్పంచ్‌లకు విశేష అధికారులు అందించారని, బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి తాము చేసిన పనులకు ఎప్పటికైన నిధులు మంజూరు చేయకపోతుందని భావించి పల్లెలను అభివృద్ధి పర్చేందుకు గ్రామాల్లో పనులు నిర్వహించిన సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులును పక్కదారి మళ్లీంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ భిక్షాటన నిర్వహించడం సిగ్గుచేటుకరమన్నారు. అనేక గ్రామాల్లో చేపట్టిన పనులకు నిధులు మంజూరు కాకపోవడం వల్ల ఎంతో మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు, మనోవేధనకు గురవుతున్నారని, బిల్లుల చెల్లింపులో అధికార పార్టీ నిర్లక్ష్యం వహించడం వల్ల పల్లెల అభివృద్ధికి అమడదూరంలో ఉంటున్నాయని, ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ముందు సర్పంచ్‌లు తలదించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని వారు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులకు రావాల్సిన బిల్లులను వెంటనే అందించి సర్పంచ్‌లు అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ కన్వీనర్ శక్రునాయక్, సర్పంచ్‌లు కట్ట సరిత అనంతరెడ్డి, ఊర్మిళ, సుజాత, రాంప్రసాద్, దశరథం, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి కాశన్నయాదవ్, మల్లేష్, రాంప్రసాద్, నర్సయ్యయాదవ్, హరిశ్చంద్ర, మహబూబ్‌అలీ, రేణయ్య, అజయ్‌యాదవ్, దశరథ్, ఆనంద్ తదితరులు ఉన్నారు.



భిక్షాటన చేస్తున్న కాంగ్రెస్ సర్పంచ్‌లు

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి..

# కంటి పరీక్షలు..!

**దృష్టిలోపాన్ని నివారించేందుకే రెండవ విడత కంటి వెలుగు.. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,జనవరి 11 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఒక బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్కరికి దృష్టిలోపం నివారించేందుకు ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో సత్ఫలితాలు సాధించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఆర్‌జీ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన రెండవవిడత కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ దృష్టి లోపం నివారించేందుకు ఈనెల 18వ తేదీ నుండి 100రోజుల పాటు 28 బృందాలతో నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. కంటి పరీక్షలు ఉదయం 9గంటల నుండి 4గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది సమయపాలన పాటించాలని 3ఆయన ఆదేశించారు. జిల్లాలో 18 సంవత్సరాలు పూర్తైన వారు సుమారు 4లక్షల52వేల మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 14వ తేదీ లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని 225 గ్రామపంచాయితీలలో 80 మున్సిపాలిటీ వార్డుల లో 28 బృందాలతో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న వారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. శాస్త్ర అవసరమైన వారిని గుర్తించి కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రీడింగ్ అద్దాలను, ప్రిస్క్రిప్షన్ అద్దాలను, ట్యాబ్ లను వైద్యశాఖ సిబ్బందికి అందించడం జరిగిందని ఆయన అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు 10 తప్పనిసరిగా పల్లెనిద్ర చేయాలని ఆయన సూచించారు. కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందజలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. నాగర్ కర్నూల్ ఎంపీ రాములు మాట్లాడుతూ కంటి చూపు సమస్య ద్వారా ఎవరు ఇబ్బంది పడవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ముందుచూపుతోఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు బాద్యతగా తీసుకోని 100%కంటి పరీక్షలు నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. వ్యవసాయం, ఆరోగ్య రంగంలో జిల్లా ముందు ఉందని ఆయన సూచించారు. నేత్రదానం చేసినట్లయితే అంధత్వం ఉన్నవారికి చూపును అందించవచ్చునని సూచించారు.

- మిగతా2లో..



సమావేశంలో పాల్గొన్న మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల, ఎంపీ రాములు, కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష



ఎంపీ రాములు



ఎమ్మెల్యే ఆల

## కేంద్ర ఎన్నికల సంఘం నుంచి జిల్లాకు చేరిన కొత్త ఈవీఎంలు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాకు బుధవారం ఉదయం 9 గంటలకు మూడు పెద్ద వాహనాల్లో వచ్చిన కొత్త ఈవీఎంలను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో పరిశీలించి ఈవీఎంలను గోడౌన్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల సంఘం మరియు ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైదరాబాద్ గారి ఆదేశానుసారం కొత్త ఈవీఎంలు హైదరాబాద్ ఈసీఎల్ నుంచి జిల్లాకు 1433 బ్యాలెట్ యూనిట్లు మరియు 1119 కంట్రోల్ యూనిట్లు జిల్లాకు వచ్చాయన్నారు. ఈవీఎంలు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, ఎన్నికల సెక్షన్ అధికారి కరుణాకర్, శ్రీనివాసులు, అశోక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, తెలంగాణ వైఎస్సార్ నుంచి హుస్సేన్, కాంగ్రెస్ నుంచి శ్రీను, బీజేపీ ఇతర పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ఘన స్వాగతం...



**కల్వకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూత్‌కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశానికి వెళ్తున్న ములుగు ఎమ్మెల్యే ధనసరి సీత్క, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డిలకు కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, దెంది శేఖర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, మండలాల అధ్యక్షులు బీస బాలరాజు, శ్రీనివాస్‌యాదవ్, సభ్యులు జంగయ్యగౌడ్, ఆరీఫ్, సుదర్శన్, వంశీ, శ్రీహరి, మాలిక్, జావిద్, రవి, అనిల్‌కుమార్, యూసుఫ్, వసురాం, సంతోష్, జావిద్, ఆంజనేయులు, రవి, అంజి తదితరులు ఉన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎంపి రాములు



**ఇటిక్యాల, జనవరి11 ప్రభాతవార్త:** ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ బాలబ్రహ్మేశ్వరిదేవి ఆలయాన్ని బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి. రాములు దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఈఓ పురందర్‌కుమార్, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అలంపూర్ మున్సిపల్ ఛైర్మన్ మనోరమ తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకే కంటివెలుగు..:ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్‌లో అవగాహన సదస్సు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి11,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అంధత్వ నివారణకే కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. భూత్పూర్‌లోని రైతు వేదికలో భూత్పూర్, మూసాపేట మండలాలకు చెందిన ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి కళ్లద్దాలు,మందులు పంపిణీ చేస్తారన్నారు. ఇంత పెద్ద మొత్తంలో సామూహిక కంటి పరీక్షలు నిర్వహించడం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. కంటి పరీక్షల కోసం వచ్చిన వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. తాగునీటి వసతి, మధ్యాహ్నం భోజన వసతి కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని, ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరూ శిబిరంలో పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. చదవడానికి ఇబ్బంది ఉంటే అప్పుడు టెస్టులు చేసి అక్కడే అద్దాలు అందజేస్తారన్నారు. ఏగ్రామంలో క్యాంప్ నిర్వహించినా ఆ మండలం బృందం మొత్తం అదే గ్రామంలో ఉండి విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## ప్రజలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటాం...

**- కళ్యాణలక్ష్మితో ఆగిన పేదింటి తల్లిదండ్రుల ఆత్మహత్యలు - ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**వంగూరు, జనవరి 11, ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రజలకు ఏ కష్టం వచ్చిన గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 40 మంది కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60 సంవత్సరాల పాలనలో పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులు ఎదిగిన ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆత్మహత్యలు చేసుకునే వారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సర్వే నిర్వహించి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశ పెట్టి పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల ఆత్మహత్యలను ఆపి ఉపశమనం కలిగించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పెళ్ళిళ్లు చేస్తున్న ఆడబిడ్డల తల్లిదండ్రులు పెళ్లి కార్డును స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగిస్తే లగ్గం రోజే కళ్యాణలక్ష్మి డబ్బులను చెక్కు రూపంలో అందించేందుకు కృషి చేస్తాన్నారు. కరువుతో కటకటలాడుతున్న రైతులకు ఊరట కలిగించేందుకు కేఎల్ఐ సాగునీటిని అందించి వ్యవసాయానికి పెద్దపీట వేశామని ఆయన అన్నారు. రైతుబంధు, రైతుభీమా పథకాలను ప్రవేశ పెట్టి వ్యవసాయ సాగుకు తోడ్పడటంతో పాటు మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకుంటూ వ్యవసాయంపై రైతులకు మక్కువ కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.నాగర్‌కర్నూల్‌ను అభివృద్ధి పర్చేందుకు ఈ ప్రాంత ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి పౌరుడి రుణం తీర్చుకునేందుకు ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ రాజునాయక్, ఎంపీపీ భీమమ్మ, వైస్ ఎంపీపీ సంధ్యా, సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, డీటీ భీష్మానాయక్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అంజి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, రాజేందర్‌రెడ్డి, అంకు సురేందర్, రాజారంగారావు, నాయకులు నరేందర్‌గౌడ్, జంగయ్య, రవి, నాగేష్, డిండి బాలస్వామి, లాలుయాదవ్, నర్సింహ్మారెడ్డి, నరి స్ రెడ్డి, సైదులు, సాయన్న, మదన్‌కుమార్‌రెడ్డి, జానిపాషా, సాధిక్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## పేదింట కల్యాణకాంతులు: ఎమ్మెల్యే ఆల

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి11,ప్రభాతవార్త :** పేదింట కల్యాణకాంతులు విరజిమ్ముతున్నాయని, కల్యాణలక్ష్మి పథకంతో ఆడబిడ్డల తల్లిదండ్రులు ధైర్యంగా ఉన్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. భూత్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మూసాపేట మండలానికి చెందిన 25మంది లబ్ధిదారులకు బుధవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. గతంలో పేదింటి ఆడపడుచులు ఆడబిడ్డ పెండ్లికి వచ్చిందంటే ఆర్థికభారంగా భావించే వారన్నారు. కానీ ఆడపడుచులు నవ్వుతూ పెండ్లి కూతురును అత్తగారింటికి పంపాలని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ పంపొద్దనే ఉద్దేశంలో పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన 16మంది బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనంతరం టీటీయూ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆల

## గుడ్‌మార్నింగ్ నాగర్‌కర్నూల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మున్సిపల్‌లోని 6వ వార్డులో గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఇంటింటికి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేవా అని తెలుసుకునేందుకు గుడ్ మార్నింగ్ నాగర్‌కర్నూల్ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గడప గడప తిరుగుతున్నప్పుడు ప్రజలు విన్నవించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. వార్డులో అంగన్‌వాడీ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరడంతో వెంటనే అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

# ఆయిల్‌ఫాం పంటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలి: గద్వాల జిల్లా కలెక్టర్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 11 ప్రభాతవార్త :** జిల్లాలో రైతులు ఆయిల్‌పాం పంటలను సాగుచేస్తూ, లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ హాలులో ఉద్యానవన శాఖ, వయవసాయ అధికారులతో ఆయిల్‌పాం సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2022,23 ఆర్థిక సంవత్సరానికి 2310 ఎకరాలలో ఆయిల్‌పాం పంటలను సాగు చేశారని, ఈ సంవత్సరం 4700ల ఎకరాల భూమిలో ఆయిల్‌పాం పంటలను సాగు చేసేందుకు లక్ష్యంగా ఉందని, జిల్లాలో రైతులు ఆయిల్‌పాం తోటల సాగు చేసేందుకు నీటి వసతి, విద్యుత్ సౌకర్యం ఉన్న భూములు కలిగిన రైతులను గుర్తించాలని, జనవరి , ఫిబ్రవరి రెండు మాసాలకు సంబంధించి మీమీ మండలాలకు ఉన్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారిగా మండల వ్యవసాయ అధికారులు ఆయిల్‌పాం తోటలపై రైతులకు ఆయిల్ పాం పంటల సాగుపై వచ్చే సబ్సిడిపై పూర్తి స్థాయిలో తెలియజేస్తూ గుర్తించాలని, మండలం వారిగా మీకు ఉన్న క్లస్టర్‌లను బట్టి ఒక్కో క్లస్టర్‌లో ఎంతమంది రైతులు ఉన్నారు, ఎన్ని ఎకరాలలో భూమిని గుర్తించాలనేది ప్లాన్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. జిల్లా ఉద్యానవనశాఖ అధికారి అక్బర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్‌పాం తోటలను సాగు చేయడంలో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్‌పాం తోటల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చని, రైతులకు ఆర్థికపరంగా లాభం చేకూరుతుందని ఆయన అన్నారు. ఆయిల్‌పాం తోటలతో పాటు అంతర పంటలను సాగు చేయవచ్చునని అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన వ్యవసాయశాఖకు సంబంధించిన క్యాలెండర్,డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి అక్బర్, జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు గద్వాల, అలంపూర్ సంగీత లక్ష్మి, సక్రియనాయక్, మండల వ్యవసాయ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ పూర్వక వాతావరణంలో కొనసాగాలి...

**షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీని ప్రారంభించిన డీఎస్పీ గిరిబాబు**



**కల్వకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని అక్షరవనంలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ష్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను కల్వకుర్తి డీఎస్పీ గిరిబాబు, వెల్దండ తహసీల్దార్ చంద్రశేఖర్, వందేమాతరం ఫౌండేషన్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు శశాంక్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు స్నేహ పూర్వక వాతావరణంలో కొనసాగాలని ఆయన వారు సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా శక్తితో కూడుకున్నదన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి పండుగకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించండి:సీఐ సైదులు

**కల్వకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా తమ తమ ఇండ్లకు తాళం వేసి స్వగ్రామాలకు వెళ్లే వారు పోలీస్ శాఖ ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ సైదులు పేర్కొన్నారు. స్వగ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో బంగారు ఆభరణాలు గాని, విలువైన వస్తువులు గాని ఉంచరాదని తెలిపారు. బీరువా తాలం చెవులు బీరువా పైన గాని సెల్ఫ్‌లో గాని ఉంచరాదని, ఇంటి ప్రధాన డోర్‌కు సెంట్రల్ లాక్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. మీ కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంటుంది, మరియు భద్రత కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. అదే విధంగా మీ ఇండ్లకు సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకొని వాటికి మీ మొబైల్‌కి అనుసంధానం చేస్తే మొబైల్ ఫోన్ ద్వారా సీసీ కెమెరా దృశ్యాలను ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందని సీఐ పేర్కొన్నారు.

## కుబేర పొదుపు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**కల్వకుర్తి, జనవరి11, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో కుబేర పొదుపు సంఘం ఆధ్వర్యంలో సహకార భారతి 44వ అవిర్భావ దినోత్సవ సందర్భంగా మహిళలకు, విద్యార్థులకు సంక్రాంతి క్రీడోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయం 10 గంటలకు కుబేర సంఘం అధ్యక్షులు శ్రీ గోవిందు పర్వతాలు పతాకావిష్కరణ చేశారు. అనంతరం పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు ముగ్గుల పోటీలు, వ్యాసరచన, మ్యూజికల్ చైర్స్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకార భారతి ప్రాంత ప్రచార ప్రముఖ్ శ్రీ కుదుముల పాండురంగారెడ్డి, సహకార బ్యాంక్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడంతో పాల్గొన్న ప్రతి విద్యార్థికి మెమెంటోలను బహుకరించారు. కార్యక్రమంలో ఎస్.మురళీధర్‌రెడ్డి, మన్న సత్యనారాయణ, కృష్ణ మోహన్, వందన, సమర్పణ, శాంతి, జగన్మోహన్‌రెడ్డి, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## మండలస్థాయి వాలిబాల్‌పోటీల విజేత డోకూర్..



**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** దేవరకద్రలో నిర్వహించిన మండలస్థాయి వాలిబాల్‌పోటీల విజేతగా డోకూర్ నిలిచింది. దేవరకద్రలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా దేవరకద్ర పోలీస్‌శాఖ అధ్వర్యంలో మండల స్థాయి యూత్‌పోటీలలో భాగంగా ఈ మండలస్థాయి వాలిబాల్‌పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపు 10 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో దేవరకద్ర మండలం డోకూర్ జట్టు మొదటి బహుమతి సాధించి విజేతగా నిలిచింది. అలాగే రెండవబహుమతిని దేవరకద్ర జట్టు కైవసం చేసుకొంది. గెలుపొందిన విజేతలకు ఎస్ఐ భగవంతరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ భగవంతరెడ్డి ప్రసంగిస్తూ క్రీడలకు ప్రతి ఒక్కరు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శారీరక దేహధారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ పోటీలలో గుముడాలరవి, రాజశేఖర్‌లు పీఈటీలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు యుగేందర్‌రెడ్డి,, సయ్యద్‌జకీ, రఘు, నాని, వంశి, యువకులు, క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన బూరెడ్డిపల్లి గ్రామసర్పంచ్ బండ్లజ్యోతి



**ధరూర్, జనవరి 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బూరెడ్డిపల్లి గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. లబ్ధిదారులు శ్రీనివాస్‌రెడ్డి తండ్రి భీంరెడ్డి వారికి రూ. 60 వేలు, తిమ్మప్ప తండ్రి వెంకటన్నకు రూ. 80 వేల ఎల్ఓసిని చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి గౌని కృష్ణకుమార్‌రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నందిన్నె గ్రామం నుంచి భక్తులు తిరుపతికి పాదయాత్ర



**కెటిదొడ్డి, జనవరి 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో గద్వాల మార్కెట్ మాజీ ఛైర్మన్ నందిన్నె ప్రకాష్‌రావు ఆదేశాల మేరకు నందిన్నె గ్రామంనుంచి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తిరుమల తిరుపతి దేవస్థానానికి 45మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరి తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి వారి దర్శనం చేసుకోవడం జరుగుతుంది. కార్యక్రమంలో బిజెపి యువనాయకుడు సందీప్‌కుమార్, విజేంద్రయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.80వేల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల టౌన్, జనవరి 11 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల పరిధిలోని విఠలాపురం గ్రామానికి చెందిన చందన భర్త విశ్వనాథ్‌రెడ్డికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి నుంచి మంజూరైన రూ. 80వేలు ఎల్ఓసి లెటర్‌ను వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు ఎల్ఓసి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న..



**జల్లాఘణపురం, జనవరి 11 ప్రభాతవార్త:** రేనాటి వీరుడు స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న 216వ జయంతిని మండల వడ్డెర సంఘం నాయకులు బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తూ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య మాట్లాడుతూ కర్నూలే జిల్లా కోవేలకుంట్ల రేనాటిగడ్డ ప్రాంతంలో బ్రిటీషు నిరంకుశపాలనకు వ్యతిరేకంగా సమరము జరిపిన పోరాట వీరుడు వడ్డె ఓబన్న అని అభివర్ణించారు. బ్రిటీష్ తెల్లదొరల గుండెల్లో దడపుట్టించిన రేనాటి వీరుడైన, ఉయ్యాలవా నరసింహారెడిండ సైన్యానికి సర్వసైన్యాధ్యక్షుడు నమ్మిన ప్రాణ స్నేహితుడు కు మాట ఇచ్చి మరణం పొందే వరకు వెంట ఉండి కల్మశం లేని కఠిన ధృవతారగా అభివర్ణించానే. వడ్డె ఓబన్న గెరిల్లా యుద్ధ నైపుణ్యాం కలిగిన అత్యంత పరాక్రమంతుడు, బహుమలి అని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మునీస్వామిచ వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు ఆంజనేయులు, సంపంగి రాములు, దాసర్ల మల్లేష్, సత్యనారాయణ, వెంకటేష్, చిన్న ఆంజనేయులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆయుష్మాన్‌భవ పథకం ఫలాలు అందివ్వాలి..

**బిజినేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :** అణగారిన వర్గాల ఆరోగ్యం భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భవ పథకం ఫలాలు అందరికి అందివ్వాలని నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి కొండా నగేష్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి కొండా నగేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా సంక్షేమ ఫలాలు అందకుండా ఆడుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో ఆయుష్మాన్‌భవ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడమే ధ్యేయంగా గ్రామ గ్రామాన ప్రజలకు బిజెపి పార్టీ కార్యకర్తలు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఉచితంగా రెండు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే మరోసారి ఏడాదిపాటు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇవ్వాల్సిన 6 కేజీల బియ్యం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రతి రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం కోటా బియ్యం ఎందుకు ఇవ్వడం లేదో బిజెపి కార్యకర్తలతో పాటు ప్రజలు పేదలు ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. పేదలు అనారోగ్యం పాలైతే ఆసుపత్రిలో ఉచతంగా ఆరోగ్యభీమా పొందే అవకాశం ఉన్న ఆయుష్మాన్‌భవ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల నుండి అమలు చేయకుండా తాత్సారం చేస్తుందని, టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా ఆ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజలకు సూచించారు. పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఆయుష్మాన్‌భవ పథకాన్ని అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని వివరించారు. మార్కండేయ రిజర్వాయర్ నిర్మాణం చేస్తామని 2018 ఎన్నికల సభలో సీఎం కెసిఆర్ ప్రకటించిన రెండేళ్లకు ఉత్తర్వులు మాత్రమే తెచ్చి క్షీరాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కాని నేటివరకు ఎలాంటి పనులు చేయకపోగా ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు దిగుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన ఏడాదిలోపే నీళ్లు ఇస్తామని ప్రగల్భాలు పలికి నాలుగేళ్ల అవుతున్నా నీళ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీకి చెందిన గిరిజన నాయకుడు వాల్యానాయక్ గొంతుపై కాలుతో తొక్కడం ఎంతవరకు సమంజసమని ఖండించారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నాయకులు కొండా నగేష్

ప్రజలను మాయ మాటలతో ఎంతకాలం మోసం చేస్తారని అన్నారు. మమ్మాయిపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన మార్కండేయ ప్రాజెక్టు పూర్తి చేసేవరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అవసరమైన చోట రూ. 3 కోట్ల ప్రజాధనంతో బ్రిడ్జిలు నిర్మిస్తూ, రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు అవసరమైన చోట నిర్మించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోలుదాసు రాము, కాటగౌని శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనారాయణ, బాలస్వామి, బాలరాజ్, వంగ రాఘవేందర్‌గౌడ్, పర్వతాలు, శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, శివారెడ్డి, ఆంజనేయులు, రాములు, చంద్రయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి గెలుపుకు నాంది...

**- క్రికెట్ క్రీడల ప్రారంభం... - అచ్చంపేట బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా**



కికెట్ పోటీలను ప్రారంభిస్తున్న శ్రీకాంత్ భీమా

**అచ్చంపేట, జనవరి 11, ప్రభాతవార్త:** క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి స్నేహభావంతో ముందుకు సాగాలని నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావిస్తూ క్రీడాకారులు సమయస్ఫూర్తితో ముందుకు సాగాలని అచ్చంపేట బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా అన్నారు. పదర మండల కేంద్రంలో పీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో పర్వదినాల సందర్భంగా గ్రామీణ క్రీడలతో పాటు క్రికెట్ పోటీలను నిర్వహించడం, పల్లెల్లో కోలహాలంగా మారుతుందన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తూ ఎక్కడో ఉన్న తమ పాత స్నేహితులను, క్రీడాకారులను కలుసుకొని స్నేహాన్ని మరింత పెంచుకునేందుకు దోహద పడుతుందన్నారు. మొదటి బహుమతి రూ.5,116లను శ్రీకాంత్ భీమా అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పదర బీజేపీ మండల అధ్యక్షులు మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, అమ్రాబాద్ మండల అధ్యక్షులు రాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామోజీ, నాయకులు మహేష్, రవి, రామాంజనేయులు, సతీష్, రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజాసేవలో ఎనలేని సంతృప్తి..

**- మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి - కస్తూర్బా పాఠశాల విధ్యార్థులకు స్పోర్ట్స్‌కిట్ అందజేత**



కస్తూర్బా పాఠశాల విధ్యార్థులకు స్పోర్ట్స్‌కిట్ అందజేస్తున్న లక్ష్మీకాంత్‌రెడ్డి

**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** ప్రజాసేవలో ఎనలేని సంతృప్తి లభిస్తుందని దేవరకద్ర మండలం మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం డోకూర్ కస్తూర్బా పాఠశాల విధ్యార్థులకు బుధవారం మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి స్పోర్ట్స్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో లక్ష్మీకాంత్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రజాసేవతోనే జన్మధన్యమవుతుందన్నారు. విధ్యార్థులు క్రమశిక్షణతో విధ్యనభ్యసించాలన్నారు. కష్టపడి కాకుండ ఇష్టపడి చదువాలన్నారు. లక్ష్యంతో ముందుకెళ్తే వారికి తప్పక విజయం వరిస్తుందన్నారు. విధ్యారంగంలో బాగా రాణించి విధ్యార్థులు అటు తమ తల్లితండ్రులకు, ఇటు చదువుకొన్ని పాఠశాలకు మంచి పేరుప్రతిష్టలు తెచ్చిపెట్టాలన్నారు. ఉపాధ్యాయుల సూచనలను పాఠించాలన్నారు. అప్పుడే జీవితంలో బాగా రాణించగల్గుతారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి స్పోర్ట్స్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ముందు వేసే ముగ్గు మహాలక్ష్మితో సమానం..

**-వనితాక్లబ్ పూర్వ అధ్యక్షులు మిడిదొడ్డి శ్రీధేవి**



ముగ్గుల పోటీల్లో వాసవీ, వనితాక్లబ్ సభ్యులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11, ప్రభాతవార్త:** ఇండ్ల ముందు వేసే ముగ్గు మహాలక్ష్మితో సమానమని వనితాక్లబ్ పూర్వ అధ్యక్షులు మిడిదొడ్డి శ్రీదేవి పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి పూర్వ అధ్యక్షురాలు మిడిదొడ్డి శ్రీదేవి ఆధ్వర్యంలో రంగవల్లి కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాసవీక్లబ్, వనితాక్లబ్ నూతన కమిటీ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి రమణకుమార్, కార్యదర్శి కంచర్ల సంపూర్ణ శ్యాంసుందర్, కోశాధికారులుగా పోల అర్చన రవికుమార్‌ల మొదటి కార్యక్రమం మహాలక్ష్మితో ప్రారంభించారు. రంగువల్లి పోటీల్లో యువతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి ఆకారపు స్వాతి, రెండో బహుమతి చంద్రమణి, మూడో బహుమతి భవానిలు దక్కించుకున్నారు. రంగువల్లుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో నిర్మల, రేణుక, రాజ్యలక్ష్మీ, నాగమణి, వాసలక్ష్మీ, లలిత, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ అడ్మినిస్టేటివ్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్, వాసవీక్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ వాస రమేష్, క్యాబినెట్ ట్రెజరర్ ఆకుతోట మధుమోహన్, పూర్వ అధ్యక్షులు దొంతు శంకర్, రాధకృష్ణ, నారాయణ, పాలాది సాయిబాబు, బాదం శివకుమార్, వనితాక్లబ్ పూర్వ అధ్యక్షులు హేమ రాణి, బాదం సునీత, వాస లక్ష్మీ, బాదం పూర్ణిమ, సుధా తదితరులు ఉన్నారు.

# తక్షణమే రైతులకు లక్ష రూ.రుణమాఫీ అమలు చేయాలి..

**జనసేనా పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముకుంద నాయుడు**



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్చార్జీ ముకుంద నాయుడు

**వనపర్తి టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు ఎలక్షన్ మెనీఫెస్టోలో ఇచ్చిన రుణమాఫీ హామీని ఏకకాలంలో మాఫీ చేయాలని జనసేనా పార్టీ వనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముకుంద నాయుడు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల ముందు రుణమాఫీ ప్రకటన చేసి రైతుల మద్దతుతో అధికారం చేపట్టి మళ్లీ ఈ 2023 ఎలక్షన్స్ రావొస్తున్న హామీని ఇంకా అమలు చేయలేదని అన్నారు. దీన్ని బట్టి చూస్తే రైతాంగాన్ని సైతం బీఆర్ఎస్ పార్టీ తమ రాజకీయ ప్రయోజనాలను వాడుకోవడాపిరి తప్ప వారిపై నిజమైన మమకారం లేదని పేర్కొన్నారు. అధికారం చేపట్టడానికి వాడుకోని వారిని మభ్యపెడుతు కాలం కొనసాగిస్తుందని తక్షణమే రుణమాఫీ నగదును బ్యాంకులకు విడుదల చేసి రైతాంగానికి ఇచ్చిన మాట నెరవేర్చుకోవాలని ఇప్పటికే నాలుగు సంవత్సరాలు అయ్యిందని తీవ్రంగా నష్టపోతున్న రైతాంగానికి చేయూత నివ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నెల రోజులుగా రబీ సీజన్ మొదలైపోయి రైతుల వ్యవసాయ పనులు ఆశావహంగా కొనసాగిస్తున్నారని కానీ ప్రభుత్వ పథకాల్లో ముఖ్యంగా భావించే రైతు బంధు పథకం ద్వారా అందాల్సిన పెట్టుబడి సాయం ఇంకా వారికి చేరలేదని మితిమీరిన పెట్టుబడి కూలీల కొరత కారణంగా ఖర్చు మితిమీరిపోయిందని కాబట్టి ఈ సీజన్ రైతుబంధు ఇంకా అందని వారికి సత్వరమే అందించాలని అలాగే ఈ పథకం చిన్నకారు రైతులకు మాత్రమే పరిమితం చేసి పెట్టుబడి సాయం రూ.10వేలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ నాయకులు బాలకృష్ణ, సురేష్ యాదవ్, ఉత్తేజ్ కుమార్, శేఖర్, ప్రవీణ్ కుమార్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలి..

మొదటి పేజీ తరువాయి భాగం...

నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే రీడింగ్ అద్దాలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి రోజు గ్రామాలలో 300మందికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన తెలిపారు. వైద్య సిబ్బందికి అవసరమైన భోజన సదుపాయాలు ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు చాలా మంచి కార్యక్రమని మన రాష్ట్రంలో చేపట్టడం ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పౌష్టికాహార లోపం, వివిధ కారణాల దృష్ట్యా చిన్నారుల నుండి వృద్ధుల వరకు కంటి సమస్యలతో బాధపడుతున్నారని ఆమె అన్నారు. కంటి సమస్యలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్కార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా 100రోజుల కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు ఈనెల 14వ తేదీలోపు ప్రణాళాకలు సిద్ధంచేసి ఆయా గ్రామాలలో, వార్డులలో కంటి పరీక్షలు నిర్వహించే తేదీల వివరాలను వారికి ముందుగానే అందించే విధంగా చూడాలని ఆమె తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు పూర్తైన సుమారు 4.52లక్షల మంది ఉన్నారని ప్రతి రోజు గ్రామీణ ప్రాంతాలలో 300మందికి, పట్టణ ప్రాంతాలలో 400మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగి అధికారులు, ప్రజా ప్రతినిధులు పల్లె నిద్ర చేయాలని తెలిపారు. గిద్దంగుల చైర్మెన్ సాయిచంద్ మాట్లాడుతూ కంటి చూపుతో బాధపడే నిరుపేదలకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను అందించడం చాలా గొప్ప ఆలోచన అని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ప్రభుత్వం మంచి కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, వేణుగోపాల్, ఎస్పీ అపూర్వరావు, జడ్పీవైస్ చైర్మెన్ వామన్ గౌడ్, ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ చర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, డీఎంహెచ్ఓ రవిశంకర్, ఎఓ సాయినాథ్, కురుమూర్తి, సింగిల్‌విండో చైర్మెన్, జడ్పీటీసీలు, ఎంపీపీ లు, ఎంపీటీసీ లు, సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సాయం..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి11, ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మరోసారి అండగా నిలిచారు. తెల్కపల్లి మండల కేంద్రానికి సైఫుద్దిన్ తండ్రి శమీరుద్దిన్ హైదరాబాద్ నాదర్‌గుల్‌లోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతని చదువుకు పూర్తి బాధ్యత వహించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సైఫుద్దిన 3 సంవత్సరం కళాశాల ఫీజు కోసం రూ.50వేల రూ॥ల ఆర్థిక సహాయాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శమీరుద్దిన్‌కు చెక్కు రూపంలో అందించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని శివాలయం ఏరియాలో నివాసం ఉంటున్న జంగయ్య (సినిమా అనౌన్సర్) బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని కల్వ కుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మున్సిపల్ చైర్మన్ వ్యక్తి గతంగా రూ.3వేల ఆర్థికసహయం అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సైదులుగౌడ్, వెంకటయ్య, భీమయ్య, బాలయ్య తదితరులు ఉన్నారు.

## పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

**ధరూర్, జనవరి 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెన్నరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిన్న వెంకటన్న ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున గ్రామ సర్పంచ్ బండ్లజ్యోతి స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో క్యాలెండర్ ఆవిష్కరణ



**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో బుధవారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పొలైట్ మాడల్ పాఠశాల అధ్వర్యంలో ఆ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదివే విధ్యార్థుల ఫోటోతో క్యా లెండర్‌ను ముద్రించి, వారి తల్లి తండ్రులతోనే ఆవిష్కరించిన ఘనత తమ పాఠశాలతే దక్కిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కథలయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలుస్తూ..భరోసా కల్పిస్తూ..

**బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**



పంచవటి దవాఖానలో బాధితుడిని పరామర్శిస్తున్న జీఎంఆర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి11, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీఎంఆర్ బుధవారం పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ అండా ఉంటామంటూ భరోసానిచ్చారు. దేవరకద్ర మండలం గోపన్‌పల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్ సురేందర్‌రెడ్డి మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు. భూత్పూర్ మున్సిపాలిటీలోని పంచవటి దవాఖానలో చికిత్స పొందుతున్న అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందదిన హోటల్ చిన్న ఆంజనేయులును పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మూసాపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కందూరు మాసయ్య ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో మరణించాడు. ఈమేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.



మాసయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేస్తున్న జీఎంఆర్

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## ●ఎంపీపీ కృష్ణ నాయక్




ఉమ్మడి జిల్లా అథ్లెటిక్ పోటీల్లో పరుగుపందెం ను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

**ఖిల్లాఘణపురం, జనవరి 11 ప్రభాతవార్త:** జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా జిల్లా స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రెండు రోజుల పాటు జరిగే ఉమ్మడి పాలమూరు జిల్లా అథ్లెటిక్స్ మీట్‌ను మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఎంపీపీ కృష్ణ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. గతంలో మండల పరిధిలోని చాలామంది యువకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పథకాలు సాధించారని గుర్తు చేశారు. క్రీడాకారులకు ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. క్రీడలు ప్రతి ఒక్కరికి అవసరమని సూచించారు. యువత సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి క్రీడలు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. రాబోయే రోజుల్లో క్రీడాకారుల సౌకార్యార్థం క్రీడా మైదానాన్ని అభివృద్ధిపరిచి మినీ స్టేడియాం ఏర్పాటుకు అన్ని విధాలా సహకరిస్తామని అన్నారు. అథ్లెటిక్ మీట్‌లో భాగంగా రెండు రోజుల పాటు పరుగు పందెం పోటీలు షాట్‌పుట్ పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. క్రీడాకారులకు భోజనం వసతి కల్పించినట్లు తెలిపారు. అనంతరం జరిగిన క్రీడా పోటీలను యువత విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచ్ వెంకటరమణ, ఎస్ఐ వెంకటేషన గౌడ్, సర్పంచులు పీనా నాయక్, గోపాల్ నాయక్, టీఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షులు విక్రం, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పురుషోత్తం, వెంకటేష్, మన్నెం గౌడ్, జాతీయ క్రీడాకారులు, యాదయ్య, పీఈటీలు దేవేందర్, చందర్, నవీన్, అశోక్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వామి వివేకానంద 160వ జయంతి



సమావేశంలో చర్చిస్తున్న వివేకానంద ఉత్సవ కమిటీ సభ్యులు

**వనపర్తి టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద మార్గంలో వివేకానంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని వివేకానంద ఉత్సవ కమిటీ అధ్యక్షులు డా.చర్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల విద్యార్థులు పాల్గొని స్వామి వివేకానంద అన్నమాట వందమంది ఉక్కు కండరాలు కలిగిన యువకులు నావెంబడి వస్తే మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బోయిల్లా బిచ్చయ్య, కోటేశ్వర్ రెడ్డి, బొడ్డుపల్లి పరుశురాం, బండారుకుమార్ స్వామి, పోచ రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, హిందూవాహిని అభిలాష పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై అవగాహన



కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం, జనవరి11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమం సర్పంచ్ క్యామ వెంకటరమణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఈనెల 18 నుండి ప్రారంభిస్తున్నది అన్నారు. గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలు సదావకాశాన్ని వినియోగించుకుని అందత్వ నివారణకు సహకరించాలని అన్నారు. సమాజంలో ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటేనే జీవన సరళి బాగుపడి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఆరోగ్య తెలంగాణ నిర్మించడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని గుర్తు చేశారు. కంటి వెలుగును విజయవంతం చేయాడానికి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కంటి వెలుగును విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రిజిస్టర్‌కు ఘన సన్మానం



జిల్లా రిజిస్టర్ ను సన్మానిస్తున్న దస్తావేజు లేఖరులు

**వనపర్తి టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా రిజిస్టర్ రవీందర్ ని నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా వనపర్తి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సబ్ రిజ్టిసర్ క్రిస్టఫర్, తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు షేక్ జహంగీర్, జిల్లా అధ్యక్షులు కుమార స్వామి, నరేష్, కృష్ణగౌడ్, జయరాం, శ్రీనివాసమూర్తి, రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాక్ పోలింగ్ ఎన్నికల్లో విజేతగా నిలిచిన జి. విజయ్‌కుమార్

**కోయిల్‌కొండ, జనవరి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్‌పోలింగ్ ఎన్నికలు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులంతా ఈ ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పాఠశాల విద్యార్థి నాయకుని ఎన్నికల్లో ఐదుగురు విద్యార్థులు వివిధ పార్టీల గుర్తులపై ఎన్నికల బరిలో నిలిచారు. ఈఎన్నికల్లో పోలింగ్ సిబ్బందిగా, ఎన్నికల సిబ్బందిగా, బిఎల్‌ఓగా, విద్యార్థులు ఉత్సాహంగా వ్యవహరించారు. అక్షర పార్టీ నుండి పోటీ చేసిన జి. విజయ్‌కుమార్ తన ప్రత్యర్థి అభ్యర్థిపై 197 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. జి. విజయ్‌కుమార్ భారీ ఓట్లతో విజయం సాధించి విద్యార్థి నాయకునిగా ఎన్నికయ్యారు. విద్యార్థి నాయకునిగాఎన్నికైన జి.విజయ కుమార్‌ను గ్రామసర్పంచ్ బి.కృష్ణ, ఉపసర్పచ్ ఖాజానవాజ్, ఎంపిటిసి ఆంజనేయులు యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌జీ, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వి.శంకరయ్య తదితరఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సుల్లో మహిళా రిజర్వేషన్‌లు విధిగా అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవస్గ సభ్యురాలు కళావతమ్మ

**వనపర్తి టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సుల్లో మహిళా రిజర్వేషన్లు విధిగా అమలు చేయాలని భారతజాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీపీఐ కార్యవర్గ సభ్యులు పి.కళావతమ్మ కోరారు. బుధవారం ఆమె స్వఃగృహంలో విలేకరులతో మాట్లాడారు. మహిళలకు రిజర్వ్ చేసిన సీట్లలో పురుషులు కూర్చుంటున్నారని నిలబడాల్సి వస్తోందని అన్నారు. ప్రశ్నిస్తే తగవు తప్పడం లేదని అన్నారు. కండక్టర్లకే అమలు బాధ్యత అప్పగించాలని ఆ మేరకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు.

**ఆర్టీసీ బస్సుల్లో చలికి గజగజ:** కిటికీ అద్దాలు, తలుపులు సరిగా లేని కొన్ని ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారని ప్రయాణికులు చలికి వణికిపోతున్నారని అన్నారు. కొన్నింటికీ కిటికీ అద్దాలు సరిగ్గాలేవని కొన్ని జామైపడవని అన్నారు. బస్సు డోర్ ఎదురు సీట్లలో కూర్చోలేని పరిస్థితని పేర్కొన్నారు. ఉదయం 6గంటలకు వనపర్తి నుండి జనంపల్లి వయా కోడేర్ పెద్ద కొత్తపల్లి వెళ్లే బస్సు పరిస్థితి ఇదేరకంగా ఉందన్నారు. ఇది లింగాల కూడా వెళ్తుందని అన్నారు. కొన్ని దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో కూడా ఈ పరిస్థితిఉందన్నారు. డిపోలో వాటినిగుర్తించి బాగుచేసినడపాలని అన్నారు.

**బస్సులు నడపకండి:** వనపర్తి వయా కొర్లకుంట, బొలారం, కొల్లాపూర్ బస్సులను పునరుద్దరించాలని కోరారు. జిల్లా కేంద్రానికి, వీపనగండ్ల మండల కేంద్రానికి వెళ్లేందుకు బాధలు పడుతున్నారన్నారు. వనపర్తి నుండి కేతెపల్లి వరకు రాత్రి 9గంటలకు బస్సు నడపాలని అన్నారు. తూరం నుండి వచ్చే ప్రయాణికులు రాత్రి వనపర్తిలో చిక్కుపోతున్నారని అన్నారు. గతంలో నడిపే వారని పేర్కొన్నారు. వపర్తి వయా చాకలిపల్లి, తుడుకుర్తి వరకు వనపర్తి నుండి పొలికెపాడు వరకు బస్సులు పునరుద్దరించాలని డిమాండ్‌చేశారు. నాయకులుజయ, జయమ్మ, లావణ్య, జ్యోతి పాల్గొన్నారు.

# ప్రజా సేవకే జీవితం అంకితం

### -మౌళిక సదుపాయాల కల్పనే ఏకైక లక్ష్యం: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

**వంగూరు, జనవరి 11, ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతాల్లో ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న అభాగ్యులకు సేవలందించి వారి అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి ఎల్లప్పుడు వారికి అందుబాటులో ఉండి ప్రజా సేవా చేయడం కోసం నా జీవితం అంకితమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం చారకొండ మండలం శేరి అప్పారెడ్డిపల్లి, పడమటి, తూర్పు, సోమ్లు తాండా వాసుల కోరిక మేరకు పర్యటించి శుద్దినీటి జల కేంద్రాన్ని మూడు తండాల్లో ఏర్పాటు చేసేందుకు, ఆయా తండాల్లో దేవాలయాలాభివృద్ధికి సహకరించడంతో పాటు యువతకు క్రికెట్ కిట్‌ను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు నిరంతరం అందించడం జరుగుతుందని, విద్యలో భాగంగా ఉన్నత చదువుల కోసం సహకరం ప్రభుత్వ పాఠశాలల్లో శుద్ధనీటి కేంద్రాలను, స్పోర్ట్స్ మెటిరియల్స్, ఉచిత కోచింగ్‌ను ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. నాణ్యమైన వైద్యం అందించేందుకు కల్వకుర్తి, ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రులకు ఉచిత అంబులెన్స్‌లను అందించడమైందని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం అవగాహన సదస్సు నిర్వహించి ఉచిత కోచింగ్ సెంటర్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ అకౌటింగ్ ట్యాలీ వంటి కోర్సులను నేర్పించి ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేపడుతున్నామన్నారు. రాజకీయాల్లోకి రావడమంటే వ్యక్తిగత స్వలాభాల కోసం, తన ఆస్తులను పెంచుకోవడానికి కాదని, అభాగ్యులైన పేద ప్రజలకు సేవలందించి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని వారికి భరోసానిచ్చి నిరంతరం వారి శ్రేయస్సు కోసం పనిచేయడమేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమ్లునాయక్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు మణిపాల్ హున్య, కుమారసింగ్, లక్ష్మణ్, నాయక్, సురేష్, బీమ్లా, గోపి, విజయ్ తదితరులు ఉన్నారు.

## జూనియర్ స్టేట్‌మీట్ బాల్ బ్యాడ్మింటన్‌కు ఇటిక్యాల గురుకుల విద్యార్థుల ఎంపిక



**ఇటిక్యాల, జనవరి 11 ప్రభాతవార్త:** ఈనెల 12 నుండి 14వరకు ఖమ్మం జిల్లాలో జరగబోయే 67వ జూనియర్ స్టేట్ మీట్‌బాల్ బ్యాడ్మింటన్‌కు ఇటిక్యాల గురుకుల పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్‌గౌడ్‌లు తెలిపారు. ఈనెల 12 నుండి 14వ తేదీ ఖమ్మంలోజరిగే జూనియర్ స్టేట్ మీట్‌బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఇటిక్యాల గురుకుల విద్యార్థులైన ప్రణీత్, రాజ్‌కుమార్, చిన్నా, నవదీప్, సాయితేజ, గోపిచంద్, జగదీష్‌లు ఎంపికైనట్లు ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల వ్యాయామఉపాధ్యాయులుభాస్కర్‌గౌడ్, చంద్రశేఖర్, ఉపప్రధానాచార్యులుశ్రీనివాస్, స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మండల నూతన కమిటీని సన్మానిస్తున్న నాయకులు

**వెల్దండ, జనవరి 11, ప్రభాతవార్త:** ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయ ఆవరణలో బుధవారం మండల ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ మండల నూతన కమిటీ అధ్యక్షులు బాదేపల్లి మల్లేష్, ఉపాధ్యక్షులుగా గంగాధరి రమేష్, వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా చిలికేశ్వరం శంకర్, సహాయ కార్యదర్శిగా గొడుగు కొండల్, ప్రచార కార్యదర్శిగా యాదయ్య, కోశాధికారిగా గొడుగు చంద్రయ్య, మండల యువజన విభాగం అధ్యక్షులు బొక్కల శ్రీను, కార్యదర్శి రసికే గణేష్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీని ముదిరాజ్ సంఘం నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు ముదిరాజ్‌లంతా ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజులు లింగం ముదిరాజ్, కృష్ణ, జమ్ముల శ్రీకాంత్, మల్లిఖార్జున్, క్యాసరపు వెంకటయ్య, నర్సింహ్మా, పుట్ట శేఖర్, మల్లేష్, హరికృష్ణ, వెంకటేష్, దేవేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక



నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి11, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘ కమిటీ ఎన్నిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకులు నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మత్స్యకార పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా మదనమోని మహేష్‌కుమార్, ఉపాధ్యక్షులు శానమోని వెంకటయ్య, కార్యదర్శిగా సంతోష్‌కుమార్, డైరెక్టర్లు మొక్తాల కృష్ణయ్య, రాఘవేందర్, వెంకటయ్య, నర్సింహ్మా, రమేష్, శ్రీనివాస్, మహేష్‌కుమార్, అశోక్, సంతోష్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. నతూన కమిటీని సంఘం నాయకులు అభినందించి నియామక పత్రం అందించారు.

## పంచాయతీ రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలి: ఎంపీఓ

**వెల్దండ, జనవరి 11, ప్రభాతవార్త:** పంచాయతీ రికార్డులను పకడ్బందిగా నమోదు చేయాలని ఎంపీఓ సునిత అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామ పంచాయతీని ఎంపీఓ సునిత తనిఖీ చేసి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీఓ సునిత మాట్లాడుతూ గ్రామంలో ఇంటి పన్నులను 100శాతం వసూలు చేయాలని, గ్రామాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలను చేపట్టాలని కార్యదర్శి మంజులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

**కొత్తకోట, జనవరి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని చిత్రలేఖనం పోటీలను బుధ వారం నిర్వహించారు. వాటితో పాటు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు సర్పంచ్ గాధం రాణి, తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, శ్రీని వాస్ రెడ్డి, నవనీత, సుభాషిణీ తదితరులు పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లలను బడిలో చేర్పించండి



**పెద్దమందడి, జనవరి 11 ప్రభాతవార్త:** విద్యాశాఖ ఆదేశానుసారం బడి బయటి పిల్లలను బడిలో చేర్పించడం జరుగుతుంది. 6-14సంవత్సరాల మరియు 15-19 సంవత్సరాల పిల్లల్ని బడిలో చేర్పించడం జరుగుతుంది. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 3 ముగ్గురు సీఆర్‌పీలు ఇంటింటి సర్వే చేయడం జరుగుతుంది. మండలంలోని జిల్లా పరిషత్ మోజర్ల పరిధిలో సేవ్యా నాయక్, బలిజపల్లి పరిధిలో సీహెచ్ తిరుపతి రెడ్డి, పెద్దమందడి కాంప్లెక్స్ పరిధిలో లావణ్య సర్వే చేయడం జరుగుతుంది.

## మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు



**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో మృతి చెందిన మృతురాలి కుటుంబ సభ్యులను బుధవారం డీసీసీ అధ్య క్షుడు జి.మదుసూధన్‌రెడ్డి (జియంఆర్) పరామర్శించారు. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్.సురేందర్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందారు. అయితే ఈ విషయం తెలుసుకొన్న డీసీసీ అధ్యక్షుడు జి.మదుసూధన్‌రెడ్డి ఆమెదశదినకర్మలో పాల్గొనడానికి గోపన్‌పల్లికి వచ్చారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి మదుసూధన్‌రెడ్డి పూలమాల వేసినివాళులుఅర్పించారు. అలాగే కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి అన్ని విషయాలు అడిగితెలుసుకొన్నారు.

## వనపర్తి పట్టణ నూతన అధ్యక్షునిగా చీర్ల చందర్



**వనపర్తి టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ నూతన పట్టణ కమిటీలో మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ డా.చిన్నారెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు, శ్రీరంగాపురం జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ సమక్షంలో వనపర్తి పట్టణ నూతన అధ్యక్షునిగా చీర్ల చందర్ ను ఎన్నుకోవడం జరిగింది. వనపర్తి మండల నూతన కమిటీని పీసీసీ ఆమోదం మేరకు వనపర్తి మండల అధ్యక్షున్ని ప్రకటించడం జరుగుతుంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న జీఎంఆర్

**మూసాపేట, జనవరి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కందూరు మాసయ్య ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి బుధవారం స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి వారి నివాసంలో మాసయ్య సతీమణి ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర, అడ్డాకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, సర్పంచ్ యాదమ్మ, జగదీశ్వర్, సురేష్, మాసయ్య, యాదయ్య, రెడ్డి కురుమయ్య, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య లు ఉన్నారు.

## నాన్ గెజిటెడ్ అధికారుల క్యాలెండర్ విడుదల



**ఇటిక్యాల, జనవరి 11 ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో క్యాలెండర్‌ను విడుదల చేశారు. క్యాలెండర్ విడుదలలో స్థానిక తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, డిప్యూటి తహసిల్దార్ నందిని, గద్వాల జిల్లా తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగార్జునగౌడ్, జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్, ఇటిక్యాల, మానవపాడు మండలాల నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు అజిత్‌కుమార్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు, శోభారాణి, అనిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బ్రహ్మోత్సవాలు

**ఇటిక్యాల, జనవరి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వావిలాల గ్రామంలో వెలసిన శ్రీ శివాంజేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు అలాగే బ్రహ్మోత్సవ కార్యక్రమాలను గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శ్రీ శివాంజనేయస్వామి ఆలయ కమిటి వారు తెలిపారు. జాతర

**బ్రహ్మోత్సవ కార్యక్రమ వివరాలు:** ఈనెల 13వ తేదీ గురువారం నుండి 17వ తేదీ వరకు శ్రీ శివాంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండగా 13వ తేదీన ధ్వజారోహణం, 14న ఉపనయన సేవ, 15న అబిషేకం, సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్రమం, 16న పల్లకిసేవ, 17న స్వామివారి జల క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి తెలిపింది.

**ఆలయ చరిత్ర:** గత సంవత్సరం మకర సంక్రమణ పుణ్యకాలమునందు స్వామివారికి ఉపనయన కార్యక్రమం రథోత్సవ జాతర బ్రహ్మోత్సవాలు గ్రామస్తులు కన్నుల పండుగగా జరిపించుకుంటారు. ఈ ఆలయం గ్రామ ప్రజలచే, దేవాదాయశాఖ వారిచే నూతనంగా శివాలయం, నర్మదాబాణం ప్రతిష్టించారు. అదే విధంగా ఈ ఆలయానికి వందల ఏళ్ల చరిత్ర ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీసీ వర్ధంతి

**ఖిల్లాఘణపురం, జనవరి 11 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రదాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రీ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రపటానికి సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రీ జై జవాన్ జై కిసాన్ నినాదానికి ప్రాణం పోసిన ధీరుడుగా అభివర్ణించారు. మొట్టమొదటి భారతరైల్వే శాఖ మంత్రిగా, హోం మంత్రిగా సమర్ధపాలన అందించిన దీక్ష దక్షుడు నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, పల్నాటి శ్రీనివాసులు, బండారినరసింహ, వనకం చంద్రయ్య. గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కూరగాయల వినియోగదారుల కేంద్రం ప్రారంభం

**రాజాపూర్, జనవరి 11 ప్రభాతవార్త:** కూరగాయల వినియోగదారుల కేంద్రాన్ని బుధవారం జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య ప్రారంభించారు. నాబార్డు సహకారంతో ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో రైతులు పండించిన కూరగాయలను నేరుగా ఈ సెంటర్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతు నుండి ఎలాంటి కటింగ్ (కమిషన్) లేకుండా రైతుకు మొత్తం అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, ఎన్‌బిఆర్‌డి అధికారి షన్ముఖచారి, అగ్రికల్చర్‌అధికారి హిమబిందు, శంకర్, ఇందిరా ప్రియదర్శిని సమస్త నిర్వాహకులు గోవర్ధిని, డైరెక్టర్ నారాయణ, లింగం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక

**రాజాపూర్, జనవరి 11 ప్రభాతవార్త :** జడ్చర్ల మండలం మర్రిచెట్టు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చౌటగడ్డ తండా, పెద్దయ్యకుంట తండాలకు సంబంధించిన పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య, మాజీ ఎంపిపి లక్ష్మిశంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో విజయ్‌కుమార్, రవికుమార్, రమేష్, బాలురాం, విష్ణు, రవినాయక్, మోహన్, రాజునాయక్‌తో పాటు ఇతరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వనపర్తి ప్రతినిధి,జనవరి 11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బలీదుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురికి రూ.2,21,500 లక్షల సీఎం రిలీఫ్ ఫండ చెక్కులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పంపిణీ చేశారు. లోకమని గొల్ల దేవరాజు రూ.35 వేలు, గౌని మన్నెపు రెడ్డి రూ.60వేలు, టి.బుడ్డమ్మ రూ.57వేలు, కొమ్ముల సాయి తేజ రూ.40వేలు, వి.సిద్దార్థ రూ.20వేలు, కె.రామ చంద్రయ్య రూ.9వేల చెక్కులను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్, ఎంపీటీసీ గణేష్, సర్పంచ్ పద్మ నరసింహ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్.నరసింహ, యాదయ్య సాగర్, శ్రీధర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సమీకృత కలెక్టర్, ఎస్పీ కార్యాలయ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని, ఎస్పీ కార్యాలయ నిర్మాణం పూర్తి దశలో ఉన్న పనులను డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని సదర్ కాంట్రాక్టర్, పోలీస్ అధికారులను ఆదేశించారు. మొత్తం పనులు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని సూచించారు. గార్డెన్ పనులను పరిశీలించిన అనంతరం త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తైన వెంటనే సీఎం కేసీఆర్ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పర్యటించి కలెక్టర్ కార్యాలయాన్ని, ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే విధంగా మహేంద్ర చౌరస్తా దగ్గర చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. జంక్షన్ వద్ద తొలగించిన నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం మాజీ మంత్రి పుట్టపగ మహేంద్రనాథ్ గారి క్యాంస విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. వెంటనే విగ్రహ ఏర్పాటు పనులను ప్రారంభించాలని మున్సిపల్ ఏఈ ప్రశాంత్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 100% పన్ను వసూలు చేయాలి



**వనపర్తి ప్రతినిధి,జనవరి 11 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 100% పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ పనులు, నర్సరీ, ఆస్థిపన్ను, ట్రేడ్ లైసెన్సు మున్సిపాలిటీ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో వనపర్తి మున్సిపాలిటీ పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ విక్రం సింహారెడ్డి, డీఈఏఈ, టీపీఎస్ వానిటరీ ఇన్స్పెక్టర్, రెవెన్యూ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ఖిల్లా యువకులు

**ఖిల్లాఘణపురం,జనవరి 11 ప్రభాతవార్త:** జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని 20మంది యువకులు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం హర్షిదగ్గ విషయమని అన్నారు. రక్తదానం చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటూ ఎదుటి వారి ప్రాణాలను కాపాడిన వాళమవుతామని తెలిపారు. యువకులు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ కాగితాల మధు, రెడ్ క్రాస్ చైర్మెన్ కుతుబుద్దీన్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్ధశాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్

**పెబ్బేరు,జనవరి 11 ప్రభాతవార్త:** పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ డీగ్రీ కళాశాల అర్ధశాస్త్ర అధ్యాపకుడు ఇ.ప్రదీప్ కి అర్ధశాస్త్ర విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ మంగళవారం గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.కృష్ణారెడ్డి పర్యవేక్షణలో రోల్ ఆఫ్ ఎన్జీ ఓస్ ఇన్ వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ఏకెస్ స్టడీ ఆఫ్ రంగారెడ్డి జిల్లా ఆప్ఏపీ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ ప్రకటించడం జరిగిందని ప్రదీప్ తెలిపారు. వాటర్ షెడ్ వల్ల నీటి సుస్థిరత పెరిగి రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడతాయని ఈ డాక్టరేట్ పెబ్బేరు కళాశాలలో పని చేస్తూ పొందడం చాలా సంతోషంగా ఉందని ప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

**వీపనగండ్ల,జనవరి 11 ప్రభాతవార్త:** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వీపనగండ్ల బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి బహుమతి చామంతి టీం, ద్వితీయ బహుమతి రాజేశ్వరి, 3వ బహుమతి పవిత్ర టీం లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఆచార వ్యవహారాలు సనాతన ధర్మాన్ని ఆచరించి వచ్చే తరానికి అందించే బధ్యత మన అందిరిపై ఉందని అన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు ముంత కుసుమ,నాగర్‌కర్నూల్ జిల్లి మహిళా అధ్యక్షురాలు ఆకుతోట కుసుమ, జిల్లా మహిళా ట్రెజరర్ శోభరాణి, వైస్ ప్రెసిడెంట్ నిర్మల,లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ మహనీయుల మల్టీక్యాలెండర్ 2023 విడుదల

**వీపనగండ్ల,జనవరి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల దగ్గర బుధవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల మల్టీక్యాలెండర్ 2023ను ఎస్ఐ రామన్‌గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య విడుదల చేశారు. ఎస్ఐ రామన్ గౌడ్, తెరాస నాయకులు ఎత్తం కృష్ణయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి మురళి మాట్లాడుతూ మహనీయులు దేశానికి చేసిన సేవ, దళిత బడుగు, బలహీనా వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువరానివని అన్నారు. ప్రతి ఒక్కరు మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూవారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు జెవి స్వామి, సీపీఎం నాయకులు ఆశన్న, ఈశ్వర్, సీఐటీయు నాయకులు రామన్‌గౌడ్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు శరత్, నాయకులు వెంకటేష్ , రాము, టీఆర్ఎస్ నాయకులు గోపి, ఎత్తం వెంకటేష్, ఆంజనేయులు, ముత్యాలు, పరిటాల రవి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తకోట,జనవరి 11 ప్రభాతవార్త:** 2023 సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా సీఐటీయు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం మున్సిపల్ కార్మికులు ఆవిస్కరించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ కార్మికులచే ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటయ్య, కురుమన్న, శేఖర్, బాలస్వామి, వరప్రసాద్, లక్ష్మీ, శిరీష, సరళ, సుశీల, దేవిడ్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**కొత్తకోట,జనవరి 11 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణానికి చెందిన చాకలి రాములమ్మ ఆకస్మాతుగా మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకునాన ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి బుధవారం ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమె కుమారుడు వెంకటేష్ ను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, సీడీసీ చైర్మెన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, కౌన్సిలర్ రాములు యాదవ్, పద్మ అయ్యన్న, సంధ్య రవీందర్ రెడ్డి, ఖాజామైనుద్దీన్, శ్రీను జీ, తదితరులు పాల్గొన్నారు.

## అమరవాయి విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి

**మల్దకల్,జనవరి 11 ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలోని ఈ నెల 9వ తేదీ నుండి 11 వరకు నిర్వహించిన 50వ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పర్యావరణ, ఇన్స్పైర్ అవార్డులు మనాక్ ప్రదర్శన 2023లో అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్యం, ప్రవీణ్‌లు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో మనకోసం గణితం అనే విభాగంలో రాష్ట్రస్థాయి తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ విద్యార్థులు జనవరి నెలాఖరులో కేరళలలోని తిరుచ్చిలో జరిగే దక్షిణ భారత స్థాయి పోటీలకు సైతం ఎంపిక కావడం జరిగింది. ఈ విద్యార్థులకు గైడ్ టీచర్ గణిత ఉపాధ్యాయురాలు అనిత వ్యవహరించారు. విద్యార్థులకు బహుమతులను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి అందజేశారు. ఈ పోటీల్లో మనకోసం గణితం విభాగంలో ప్రతిజిల్లా నుండి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను గైడ్ టీచర్ అనితను ప్రధానోపాధ్యాయులు జానకమ్మ పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# బాలలతో పనిచేయిస్తే కఠిన చర్యలు

### ●గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 11 ప్రభాతవార్త:** బాలలతో పని చేయిస్తే కఠిన చర్యలు ఉంటాయని, అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ హాలులో శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ స్మైల్ 9వ కార్యక్రమ సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల చివరి వరకు జిల్లా పరిధిలోని పరిశ్రమలు, ఇటుక బట్టీలు, హోటళ్ళు, దాబాలు, బైక్ మెకానిక్ షాపులు ఇతర ప్రదేశాల్లో పిల్లలు పనిచేసే అవకాశం ఉన్న ప్రదేశంలో బాల కార్మికులను గుర్తించి పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మికశాఖ అధికారికి ఆదేశించారు. భిక్షాటన చేసే చిన్నారులను గుర్తించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని డిసిపిఓ స్టాఫ్ ను ఆదేశించారు. 18 సంవత్సరాల్లోపు పిల్లలు ఎక్కడ కూడా పనుల్లో ఉండకుండా చదువుకోవాలని జిల్లాలోని పాఠశాలలోని డ్రాపవుట్ చిల్డ్రన్స్ లేకుండా చూడాలని, పాఠశాలల్లో పిల్లల హాజరుశాతం మెరుగుపరచాలని డీఈఓను ఆదేశించారు. ఎక్కడైనా పాఠశాలకు రాకుండా ఉన్న పిల్లలు ఉంటే జిల్లా బాలల సంరక్షణ విభాగం వారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పిల్లల సంరక్షణ కోసం పని చేసేందుకు ఎన్‌జిఓలు మరింత మెరుగ్గా కృషి చేయాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ముసాయిదాబేగం, డీఈఓ సిరాజుద్దిన్, కార్మికశాఖ అధికారి మహేష్‌కుమార్, ఎస్సీ, బిసి వెల్ఫేర్ అధికారి శ్వేత, బిఆర్‌బి కో ఆర్డినేటర్ హేమలత, ఆపరేషన్ స్మైల్ ఎస్ఐ రాజు, సిడబ్ల్యుసి జయభారతి, శైలజ, డిసిపిఓ నరసింహ, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ శివలీల, ఎంవి ఫౌండేషన్ హన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## డిగ్రీ గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 11 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రవేశానికి 2023 నుండి 2024 సంవత్సరానికి దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్‌లో అర్హులైన విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2023 నుండి 2024 విద్యా సంవత్సరానికిగాను దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి ఆఖరి తేది ఫిబ్రవరి 5,పరీక్ష తేదిమార్చి 5 ఉంటుందని, 2022 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన వారు, 2023 ప్రస్తుత ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువు తున్న మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులుగా పేర్కొ నడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారు 1.5 లక్షలలోపు, పట్టణంలో ఉన్న వారు 2 లక్షలు గలవారై ఉండాలన్నారు. డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చని తెలిపారు. నాణ్యత కలిగిన విద్యనందిస్తున్న ఈ కళాశాలలో విద్యార్థినిలు చేరి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సిడిఓ ఎస్. రఘు, టిఎస్‌డబ్ల్యూఆర్ ఎస్. లక్ష్మీనారాయణ ఉన్నారు.



## వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### ఆపద సమయంలో మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది: వనపర్తి జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు

**వనపర్తి క్రైమ్,జనవరి 11 ప్రభాతవార్త:** జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని కళ్యాణసాయి గార్డెన్ ఫంక్షన్‌హాల్ లో ఏర్పాటు చేసిన మెగారక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ అపూర్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్యాన్సర్, హీమోఫీలియా, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిని వారికి ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్న వారి కోసం అవసరం ఉంటుందని రక్తదానం చేసి అటువంటి వారి ప్రాణాలను కాపాడడం ద్వారా మనకు కూడా మంచి చేకూరుతుందని అన్నారు. రక్తదానం మహాదానమని రక్తదానంపై అపోహలు వద్దని ఎస్పీ సూచించారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడానికి ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషీ ప్రతి 5నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహవంతంగా మారుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు, మహిళలు, పత్రిక మీడియా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా 2మంది రక్తదానం చేశారు. ఈ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.రక్తదానం చేసిన రక్తదాతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ రక్తదా శిబిరం ద్వారా 62 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసాచారి, ఆత్మకూరు సీఐ రత్నం, వనపర్తి రూరల్ ఎస్ఐ చంద్రమోహన్, రూరల్ రెండవ ఎస్ఐ రామరాజు, జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల ఎస్సైలు, ఎస్పీ పీఆర్ఓ రాజగౌడు, రెడ్ క్రాస్ చైర్మెన్ ఖాజాకుతుబుద్దీన్, వైస్ చైర్మెన్ సయ్యద్ కలాం పాషా, జిల్లా సెక్రటరీ కృష్ణ సాగర్, రెడ్ క్రాస్ ఆలకవర్గ సభ్యులు గోనూరు యాదగిరి, సామాజిక కార్యకర్త పోచ రవీందర్, విద్యార్థులు, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ అపూర్వరావు

## చెంచుల ఆర్థిక అభ్యున్నతికి కృషి : జిల్లా కలెక్టర్

**అచ్చంపేట,జనవరి 11 ప్రభాతవార్త:** ఐటిడిఏ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చెంచుల సంక్షేమ పథకాలను అందించి జీవన నైపుణ్యాలను పెంపొందించుతామని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. మేడిమలకల, సంగిడిగుండాల గ్రామంలో 14 కుటుంబాలకు బుధవారం లింగాల మండలంలోని మేడిమలకల గ్రామంలో ఆర్డీటి సంస్థ ద్వారా పుట్టలు, చాపల వలల పంపణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐటిడిఏ, ఆర్డీటి వంటి సంస్థల ద్వారా చెంచుల జీవన నైపుణ్యాలను పెంచి వారి కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటిడిఏ నుంచి వచ్చిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. తాగుడుకు బానిసలుగా మారి కుటుంబాలను సంక్షోభంలోకి నెట్టకూడదన్నారు. మేడిమలకల సంగిడి గుండాల గ్రామప్రజలు తమకు తీవ్రంగా ఉందని, అలాగే ఎండకు ఎండకుండా వానకు తడవకుండా ఉండేలా ఇండ్లను మంజూరు చేయాలని, ఉపాధిహామీ పనులను ప్రతి కుటుంబానికి వంద రోజులు కల్పించాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ నీటి సమస్యను తీర్చేందుకు అడవిలో ఉన్న ఊటబావి, చెక్ డ్యాంను పరిశీలించేందుకు మేడిమలకాల నుండి అడవిలో కాలినడకన వెళ్లి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణానికి ఫ్యాబ్రికేటెడ్ విధానంలో ఉట్నూర్‌లోనిర్మించిన గృహాలను పరిశీలించేందుకు చెంచులకు ఐటిడిఏ నుండి వాహనాన్ని ఏర్పాటు చేస్తానని వెళ్లి పరిశీలించాలని కోరారు. స్వచ్ఛంద సంస్థ ఆర్‌డిటి ద్వారా 400ల ఇండ్లను ఫ్యాబ్రికేటెడ్ విధానంలో నిర్మించి అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. వెంటనే బోరు మరమ్మతులు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని ఆదేశించారు. ఈజీఎస్ ద్వారా ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించాలని డిఆర్‌డిఏ సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు పని అందిస్తాన్నారు.కొత్తసిమ్ కార్డులతో రిజిస్ట్రేషన్ అకౌంట్ ఓపెన్ చేసేందుకు కావలసిన సిమ్ కార్డులను అందజేస్తానని వెంటనే జాబ్ కార్డులు ఉన్న అందరికి అకౌంట్ ఓపెన్ చేసి డబ్బులు అందేలా చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఆర్ఓఎఫ్ఆర్ భూమి ఉన్న కొంతమంది తమకు రైతుబంధు రావడం లేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఎక్కడ పెండింగ్ ఉందో విచారించి రైతుబంధు అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. తమకున్న వ్యవసాయ పొలంలో విత్తనాలను అందించాలని కోరగా లిస్ట్ ఇవ్వాలని ఎంపిడిఓను ఆదేశించారు. చదువుకు ఆటంకం కలుగుతుందని, మేడి మలకాలలో అంగన్‌వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా అందుకు స్పందించి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అప్పాపూర్ పెంటలో గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దుప్పట్లను పంపిణీ చేశారు. చెంచు మహిళలతో మాట్లాడి టైలరింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు. మల్లాపూర్ పెంటను సందర్శించి తేనెటీగల పెంపకం ఫామ్‌ను పరిశీలించారు. తేనె సేకరణలో లాభం ఎంతవరకు వస్తుందని అడగి తెలుసుకున్నారు. తేనెటీగల పెంపు సరైన పద్దతిలో పెంచేందుకు హైదరాబాద్‌లో శిక్షణ ఇప్పిస్తానని, శిక్షణకు హాజరు కావాలని ఆయన కోరారు. మహిళలు తయారు చేసిన చీపురులను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి అందే రుణాలను తీసుకుని మంచి నాణ్యమైన అడవి ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌లో అధిక లాభాలు పొందేలా చెంచులు అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ రీజినల్ మేనేజర్ పుష్పలత, డిటిడిఓ అనిల్ ప్రకాష్, లింగాల తహసిల్దార్ ఎండి మునీర్, ఎంపిడిఓ గీతాంజలి, ఐటిడిఏ మేనేజర్ జఫర్‌హుస్సేన్, ఎడిటిడిఓకమలాకర్‌రెడ్డి, డిపిఎం లక్ష్మయ్య, ఉపాధిహామీ సిబ్బంది మల్లేష్, ఆర్డీటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాలినడకన అడవిలో వెళ్తున్న కలెక్టర్

## సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి : ఎమ్మెల్యే

**గండీడ్,జనవరి 11 ప్రభాతవార్త :** మండల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. ఎంపిపి అధ్యక్షతన బుధవారం నిర్వహించి గండీడ్ మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. కంటి వెలుగు ప్రోగ్రాం ఎంతో గొప్పదని నిరుపేదలకు వరం లాంటిదని తెలిపారు.

**సర్పంచ్‌ల నిరసన:** అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు నిరసన తెలిపారు. కాంగ్రెస్ వారు వాకౌట్ అయి వెళ్లిపోయారు. సర్పంచ్‌లకు తెలియకుండానే నిధులు డ్రా చేసుకోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. మాకు తెలియకుండా గ్రామ పంచాయతీ అకౌంట్లలో ఉన్న డబ్బులు తీసుకోవడం, మళ్లించడం ఎంతవరకు సమంజసమని మీరు పెట్టరు వేరే వాళ్లను పెట్టనివ్వరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు మాకు తెలియకుండానే ఎలా లాక్కుంటున్నారో కాంగ్రెస్ సర్పంచ్‌లు సభనుంచి వాకౌట్ అయ్యారు. ప్రతి సమావేశంలో మంగంపేట తండా, సంగాయిపల్లి, చౌదర్‌పల్లి, పెద్దతండా, ధర్మాపూర్ సర్పంచ్‌లు సమస్యలను అడగడం అధికారులు చెప్పడం అంతే తప్ప సమస్య మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవి రాజ్‌కుమార్‌రెడ్డి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యాగౌడ్,కో ఆప్షన్ మెంబర్ సలీం, తహసిల్దార్‌లు జ్యోతి ఆంజనేయులు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్, ఎంపిటిసిలసంఘం అధ్యక్షుడు వెంకటేష్, ఎంపిడిఓ ఉపేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, ఆశావర్కర్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి



## వనపర్తి జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగుల 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి



**వనపర్తి ప్రతినిధి,జనవరి 11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగుల 2023 వాల్ క్యాలెండర్‌ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మంత్రితో పాటు కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎంపిరాములు, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,షేక్ యాస్మిన్ భాష, కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష, అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, డిప్యూటి సీఈఓ డిఆర్‌డిఏ, ఈడి ఎస్సీ కార్పోరేషన్,మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గట్టుమీది భానుప్రసాద్ సయ్యద్ రషీద్, కౌన్సిల్ మెంబర్స్ లక్ష్మీకాంత్, ఇబ్రహీం, విశ్వేశ్వర్‌రెడ్డి, కోశాధికారి సుజాత, గురురాఘవాచారి, రాఘవ, భరత్, రాంబాబు, భాస్కర్, వెంకటేష్, రాజు, నాగరాజు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హనుమంతు పాల్గొన్నారు.

## నేడు కొత్తకోట పట్టణానికి ఎమ్మెల్యే రాక

**కొత్తకోట,జనవరి 11 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి విచ్చేయుచున్నట్లు జడ్పీవైస్ ఛైర్మెన్ వామన్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10గంటలకుసింగిల్‌విండో కార్యాలయం వద్ద రృదానశిబిరం ప్రారంభించి,మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.వ్యవసాయ సహాయ కార్యాలయాన్ని ప్రారంభించి మండల పరిషత్ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ, మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి, రైతుభీమా చెక్కులను అందజేసి, కంటి వెలుగుపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**గండీడ్,జనవరి 11 ప్రభాతవార్త:** మండలంలోని పగిడ్యాల్ గ్రామానికి చెందిన తిలేటి అంజిలయ్య భార్య వెంకటమ్మ బుధవారం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డిసిసిబి ఛైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం నిమిత్తం రూ. 5 వేలు అందజేశారు. బిఎంఆర్ సభ్యులు, మాజీ ఎంపిటిసి కుందేటి కిష్టయ్య, బోరు కృష్ణయ్య, మాసయ్య, ఎం. శంకర్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మహిళా నేతకు పరామర్శ

**అడ్డాకుల,జనవరి11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం సీనియర్ పాత్రికేయుడు రిపోర్టర్ రవికుమార్ భార్య మహిళా నేత ఆవుల సుజాత ను తహసిల్దార్ కిషన్ బుధవారం పరామర్శించారు. ఇటీవల పక్షవాతానికి గురై కోలుకున్న సుజాత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి మానసిక పరిస్థితులకు గురికాకుండా మనోధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకోవడం జరుగుతుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసల్దార్ శ్రీనివాసులు ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్

**అడ్డాకుల,జనవరి11 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలంలోని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలసరి బాలరాజు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కిషన్ నాయక్ చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల కుటుంబాల స్థితిగతులు మెరుగుపరుచుకోవడానికి ప్రతి ఒక్కరు పిల్లల్ని మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో స్థిరపడే విధంగా పెంచాలని కోరారు. ప్రస్తుతం నడుస్తున్న కాలాన్ని బట్టి మనం మారాలి రాజకీయంగా ఎదగాలని పది మందికి సాయం చేసే విధంగా ఉండాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ సహత్ ఇషాన్, మండల అధ్యక్షులు మంగరాయి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, సుజాతచ ఎలసరి శ్రీహరి, రమేష్, తిరుపతయ్య, రవికుమార్, రవీంద్ర, నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు తదితరులు ఉన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

**అడ్డాకుల,జనవరి11 ప్రభాతవార్త:** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని గ్రామీణ క్రీడాప్రాంగణంల అడ్డాకుల పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి 2కె రన్, వాలీబాల్ క్రీడాపోటీలను స్థానిక ఎస్ఐ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువకులే రేపటి దేశ భవిత అంటూ యువకులు క్రీడల పట్ల మక్కువ చూపాలని ఆయన సూచించారు. నేటి యువతకు కావాల్సింది విద్యా, క్రీడలు వీటిపై క్రమశిక్షణ, ప్రణాళికబద్దంగా నడుచుకుంటూ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున రెడ్డి, ఎంపీటీసీ రంగన్న గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకులు భీమన్న యాదవ్ లతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.